# ఇమిటేట్ వైరల్



(సినిమా )

టాలీవుడ్ మొత్తం 'పుష్ప-2' మేనియాతో ఊగి పోతుంది. తాజాగా వైల్డ్‌ఫైర్ అంటూ అందాల భామ పాయల్ రాజ్‌పుత్ కూడా ఓ వీడియో నెట్టింట పోస్ట్ చేసింది. పుష్పరాజ్‌కి హిందీలో ఎలాంటి ఫాలోయింగ్ ఉందో అందరికీ తెలిసిందే. ఇక హిందీలో పుష్ప చెప్పే డైలాగులకు ప్రత్యేక ఫాలోయింగ్ కూడా ఉంది. తాజాగా వైల్డ్‌ఫైర్ డైలాగ్‌ని పాయల్ తనదైన రీతిలో ఇమిటేట్ చేస్తూ వీడియో చేసింది. ఈ వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేయగా, అది ప్రస్తుతం వైరల్ అవుతోంది. దీంతో పుష్పరాజ్ ఫీవర్ కేవలం కామన్ ఆడియెన్స్‌నే కాకుండా సెలెబ్రిటీలను సైతం రీల్స్ చేసేలా చేస్తోందని పలువురు కామెంట్స్ చేస్తున్నారు.

# గర్ల్‌ఫ్రెండ్ కోసం వాయిస్ ఓవర్



సినిమా : పుష్ప సినిమా ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో రష్మిక నెక్స్ట్ మూవీకి అదిరిపోయే హైప్ దక్కింది. దర్శకుడు సుకుమార్ రష్మిక నెక్స్ట్ మూవీ 'గర్ల్‌ఫ్రెండ్' గురించి ప్రస్తావించాడు. ఆ సినిమా టీజర్ తాను చూశానని అందులో రష్మిక పర్ఫార్మెన్స్ వేరే లెవెల్ అని పొడిడాడు. ఇప్పుడు 'గర్ల్‌ఫ్రెండ్' చిత్ర టీజర్‌ని పుష్ప-2 సినిమాతో పాటు ప్లే చేసేందుకు మేకర్స్ రెడీ అవుతున్నట్లు తెలుస్తోంది. ఈ టీజర్‌లో మరో స్పెషాలిటీ కూడా ఉండబోతుందట. ఈ సినిమా టీజర్‌లో రష్మిక పాత్రను పరిచయం చేయడం, ఆ పాత్రను నెరేట్ చేయడం లాంటి సీన్స్‌కు రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ వాయిస్ ఓవర్ ఇచ్చినట్లుగా సమాచారం. గతకొంత కాలంగా రష్మిక, విజయ్ దేవరకొండ రిలేషన్‌లో ఉన్నట్లుగా రీసెంట్‌గా రష్మిక ఓ ఈవెంట్‌లో క్లూ కూడా ఇచ్చేసింది. ఇప్పుడు రష్మిక కోసం ఆమె బాయ్‌ఫ్రెండ్ వాయిస్ ఓవర్ ఇస్తున్నాడనే వార్త 'గర్ల్‌ఫ్రెండ్' టీజర్‌పై ఆసక్తిని పెంచుతోంది.

# అది లైఫ్ రిస్క్



రకుల్

'సినిమా : 'అది అక్టోబర్ 5. ఎప్పట్లాగే ఉదయం జిమ్‌కి వెళ్లాను. 80 కేజీలు లిఫ్ట్ చేశాను. ఉన్నట్టుండి వెన్నులో నొప్పి మొదలైంది. జిమ్‌లో ఇలాంటి నొప్పులు సహజం. అందుకే పట్టించుకోలేదు. ఇంటికెళ్లి, రెడీ అయ్యి షూటింగ్‌కి వెళ్లిపోయాను. నేను చేసిన అతిపెద్ద తప్పు అదే. షూటింగ్ ముగించుకొని రాత్రి ఇంటికి వచ్చాక, నొప్పి అధికమైంది. వంగలేక పోయాను. చివరకు దుస్తులు కూడా మార్చుకోలేకపోయాను. జిమ్‌కి వెళ్లడం ఆపితే తగ్గిపోతుందిలే అనుకొని నాలుగురోజులు జిమ్‌కి గ్యాప్ ఇచ్చాను అని రకుల్ ప్రీత్ సింగ్ తెలిపింది. ఇటీవల ఆమె గాయపడిన విషయం విదితమే. ఒక ఇంటర్వ్యూలో ఈ విషయమై వివరించింది. నాలుగోరోజు నడుము కింద భాగం మొద్దుబారిపోయింది. బీపీ కూడా డౌన్ అయ్యింది. ఉన్నట్టుండి స్పృహ కోల్పోయాను. ఇంట్లో వాళ్లు హుటాహుటిన హాస్పిటల్‌కి తీసుకెళ్లారు. నేను ఇదంతా ఎందుకు చెబుతున్నానంటే.. జిమ్ చేసేవాళ్లు వెన్ను నొప్పిని తేలిగ్గా తీసుకోవద్దు. అది లైఫ్‌నే ప్రమాదంలో పడేసే ఛాన్సుంది. ఏదేమైనా ప్రస్తుతమైతే నా ఆరోగ్యం కుదుటపడింది. నేను బాగానే ఉన్నాను' అంటూ చెప్పుకొచ్చింది రకుల్.

# అనన్యకు డీఎన్ఏ పరీక్ష ...

(సినిమా )

అనన్యపాండే పరిచయం అఖ్కరలేనిపేరు. లైగర్ బ్యూటీ అంటే అందరికీ తెలుసు. తాజాగా ఒక యూట్యూబ్ చానల్‌లో అనన్య తండ్రి చంకీ పాండేతో చిట్ చాట్ చేసింది.

మీరు మంచి నటుడిని అని అనుకుంటున్నారా? అని ప్రశ్నించింది. "ఇంట్లోనా లేదా తెరపైనా? నేను స్క్రీన్‌పై కంటే ఇంట్లోనే మంచి నటుడిని అని అమ్మ అనుకుంటుంది" అని అన్నాడు. కుమార్తె నటనా సామర్థ్యం, ఎదుగుదల గురించి కూడా మాట్లాడారు. ఎనిమిది ఎపిసోడ్‌ల 'కాల్ మి బే' వంటి సిరీస్‌ను ముందుకు నడిపించగల అనన్య సమర్థతను హైలైట్ చేశాడు. తన నటనా ప్రయాణాన్ని కూతురితో పోల్చిచూస్తూ చమత్కరించాడు. అతడు ఏవో కొన్ని సన్నివేశాలలో రాణించానని.. కానీ అనన్య మొత్తం ప్రాజెక్ట్‌ను ముందుకు నడిపించడంలో ప్రతిభ ఆశ్చర్యపరిచిందని, తన కుమార్తె డిఎన్ఎను పరీక్ష చేస్తే అందులో తన యాక్టింగ్ స్కిల్స్ ఉంటాయని చమత్కరించాడు. తనలోని లోపాల గురించి చెప్పాల్సిందిగా తన తండ్రిని అడిగింది. నిజానికి లోపాల వల్ల మనం మంచి నటులమవుతాం అని చంకీ అన్నారు.

